

చింతలమానేపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



కౌటాల: సాండ్‌గాంలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వసంత్ రావు, నాయకులు

# అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి



బెజ్జూర్ : కుకడలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

- ప్రచారంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప
- బెజ్జూర్ మండలంలో సుడిగాలి పర్యటన

బెజ్జూర్, నవంబర్ 21 : మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని.. మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పేర్కొన్నారు. కుకుడ, కాటెపల్లి, అంబాగట్ తదితర మారుమూల గ్రామాల్లో గతంలో స్వయంగా కాలినడక తిరిగి ఆయా గ్రామాలకు రవాణా సౌకర్యం రోడ్లు, వంతెనలు నిర్మించామని కోనప్ప గుర్తు చేశారు. మంగళవారం మండలంలోని ముంజంపల్లి, బారెగూడ, పోతెపల్లి, కాటెపల్లి, కుకుడ, అంబాగట్ తదితర మారుమూల గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కుకుడలో ఏర్పాటు చేసిన సభలో ముందుగా బీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెల్యేను శాలువతో సన్మానించిన అనంతరం ఆయన సభలో ప్రసంగించారు. ఆయా మారుమూల గ్రామాల్లో గతంలో తాను స్వయంగా కాలి నడకన నడిచి తిరగి గ్రామాల్లో రవాణా సౌకార్యం లేక ప్రజలు పడుతున్న ఇబ్బంధులను గమనించామన్నారు. ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపించి అభివృద్ధి , సేవ చేసేందుకు అవకాశమివ్వడంతో ఆయా గ్రామాలకు రోడ్లు, వంతెనలు నిర్మించడానికి సీఎం కేసీఆర్ నిధులు విడుదల చేశారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అంటేనే రైతు సర్కార్ అని కొనియాడారు. రైతుల కోసం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. బారెగూడ నుంచి కుకుడ మీదుగటా బెజ్జూర్ వరకు బీటి రోడ్డుతో పాటు కుకుడ వాగుపై వంతెన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అదే విధంగా కుకుడ నుండి అంబాగట్ వరకు బీటి రోడ్డుతో పాటు కుకుడ ఒర్రెపై వంతెన నిర్మాణం చేశామన్నారు. మళ్లీ అవకాశమిస్తే చేళ్లు, పొలాల్లో వెళ్లేందుకు గట్లపై రోడ్లు వేయించి పశువులకు, రైతులకు సౌకార్యం కల్పిస్తామన్నారు. ఎన్నికల సమయాల్లో మాత్రమే కనిపించే నాయకులు వచ్చి మోస పూరిత మాటలు చెబుతున్నారని వారి మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కేసీఆర్‌ను ఓడించేందుకు బీజేపి, బీఎస్పీలు కలిసి రాష్ట్రంలో కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారన్నారు. ఎల్లవేళలా ప్రజలతో ఉండి సేవలందిస్తున్న తనను మరోసారీ ఎమ్మెల్యేగా కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో తనను గెలిపించి సేవా చేసే అవకాశం ఇవ్వాలని కోరారు. అంతకు ముందు ఎమ్మెల్యేకు కుకడ గ్రామస్తులు భాజా భజంత్రీలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యేకు మహిళలు నుదుట తిలకం దిద్ది పూల మాలలు మెడలో వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కోనప్పకు కుకుడలో తొలిసారిగా పరిచయమైన వృద్ధుడు సడ్మెక రామయ్యను ఎమ్మెల్యే కోనప్ప శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పంద్రం పుష్పలత, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు కోండ్ర జగ్గాగౌడ్, సహకార సంఘం చైర్మన్ కుర్సింగ ఓంప్రకాశ్, సెర్ఫ్ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పొర్షెటి శ్రీదేవి, వైస్ ఎంపీపీ సడ్మెక జ్యోతి, కో–ఆప్షన్ సభ్యుడు బషారత్ ఖాన్, సర్పంచ్‌లు ఆసియా భాను, తలండి తిరుపతి, కాటెల అంజలి, సిడం భీంరావు, రేణుకుంట్ల పెంటయ్య, చాపిలే కళావతి, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**• కౌటాల మండలంలో..**

కౌటాల, నవంబర్ 21: మండలంలో బీఆర్‌ఎస్ ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. మండలంలోని నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్ తరుపున ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఆదె వసంత్‌రావు మండలంలోని పార్డీ, సాండ్‌గాం, వీరవెల్లి, కనికి గ్రామాల్లో , బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు నక్క శంకర్ మండలంలోని కన్నెపల్లి, నాగెపల్లి, గిన్నెలేటి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అతని కుటుంబం నియోజకవర్గ ప్రజలకు చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన మ్యానిఫెస్టోను ప్రతి ఒక్కరికి అర్థమయ్యేలా వివరించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కోనేరు కోనప్పను అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. వారి వెంట సర్పంచ్‌లు ఆనంద్‌రావు, దామోధర్, లక్ష్మి, రమేశ్, నాయకులు అశోక్, నాం దేవ్, భాస్కర్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**• కాగజ్‌నగర్ పట్టణంలో..**

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, నవంబర్ 21: కాగజ్‌నగర్ పట్టణంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డు నంబర్ 13, 14, రిక్షా కాలనీ, ఎన్జీఎస్ కాలనీలో ప్రతి ఇంటిని తలుపు తట్టి కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరుతూ సిర్పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి కోనేరు రమాదేవి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ సర్కార్ ఇంటింటికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నదని అందుకే ప్రభుత్వాన్ని మూడోసారి ఆశీర్వదించాలని కోనేరు మధులిక బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలతో తెలంగాణను నంబర్ వన్ స్థానంలో ఉంచారన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి కోనేరు కోనప్పను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి రమాదేవి, మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, కౌన్సిలర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ కావేటి సాయిలీల కుమారుడు కావేటి విజయ్ కుమార్, ఆయా కాలనీలా కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**• చింతలమానేపల్లి మండలంలో..**

చింతలమానేపల్లి, నవంబర్ 21 : మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను గ్రామస్థులకు వివరిస్తూ బీఆర్‌ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కోనప్పను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మహేశ్, ప్రసాద్, మారుతి, శంకర్, దివాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**• అభివృద్ధిని చూసి ఓటేయండి**

కాగజ్‌నగర్, నవంబర్ 21: పాత రోజులు గుర్తుకు తెచ్చుకోండి..చేసిన అభివృద్ధిని గమనించండని బీఆర్‌ఎస్‌ఎమ్మెల్యే అభ్యర్థి కోనప్ప అన్నారు. కాగజ్‌నగర్ మండలంలోని ఈస్గం దుర్గానగర్ విలేజ్ నంబర్–9, 5లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. ఇక్కడ జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కుకుడలో ఎమ్మెల్యేకు పూల దండను మెడలో వేసి స్వాగతం పలుకుతున్న మహిళలు



కాగజ్‌నగర్: కోనప్పకు విరాళం అందించి హారతితో ఆహ్వానిస్తున్న మహిళలు



జైనూర్ : శేకుగూడలోని ఓ చేన్లో పత్తి ఏరుతున్న ఫారినర్లు

## జైనూర్‌లో విదేశీబృందం సందడి

జైనూర్, నవంబర్ 21 :కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఏజెన్సీ ప్రాంత జైనూర్ మండలంలో మంగళవారం ఫారినర్లు పత్తి చేన్లో సందడి చేశారు. ప్రగతి చేతన ఆర్గానిక్ సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేంద్రియ వ్యసాయ సాగును పరిశీలించేందుకు విదేశీ ప్రతినిధుల బృందం జైనూర్ కు చేరింది. బ్రిటిష్, ఫ్రెంచ్, స్పేనిస్, డెట్చేట్, దేశాలకు చెందిన పది మంది ఫారినర్లు ఈ పర్యటనలో పాల్గొన్నారు. జైనూర్లోని శేకుగూడ గ్రామంలోని ఓ ఆదివాసీ రైతు చేన్లో కాసేపు పత్తి ఏరుకున్నారు. దగ్గరలోని పత్తి చేన్లను పరిశీంచారు. రాసిమెట్ట గ్రామంలో రైతులను సాగు పద్ధతులు అడిగి తెలుసుకున్నారు. రసాయన వ్యవసాయాన్ని వీడి ఆర్గానిక్ సాగు వైపు రైతులను ప్రోత్సహించడమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశమని చేతన ఆర్గానిక్ సంస్థ సీఈవో ఆర్ నందకుమార్ వివరించారు. రాష్టంలోని ఆర్గానిక్ సాగు రైతుల సంఖ్య పెరిగిందన్నారు. ఎరువుల వాడకం తగ్గించి బయోఫర్టిలైజర్ తయారీ పై రైతులకు అవర్నెస్ కల్పిస్తున్నామని తెలిపారు. దీంతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చేలా రైతులను చైతన్యం కల్పిస్తున్నామని ఫారనర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో విదేశీ బృందం సభ్యులు రాల్ఫ్ హెల్మన్, సబ్రిన స్కామెక్, కాస్టేన్ రైడ్డర్, జుట్ట గోల్డ్బెర్గ్, ఆర్గానిక్ సంస్థ ప్రతినిధులు శ్రీరంగా రాజన్, వివిత్ సుబ్రమన్యం, జనరల్ మేనేజర్ దాసండ్ల ప్రభాకర్, అసిస్టెంట్ మేనేజర్ ముజీద్, క్లస్టర్ కో ఆర్డినేటర్ కవిత తదితరులు ఉన్నారు.

## కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేయాలి



జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్‌ను ఎన్నికల సాధారణ పరిశీలకుడు రాహుల్ మహిపాల్ తో కలిసి పరిశీలిస్తున్న కలెక్టర్

ఆసిఫాబాద్ టౌన్,నవంబర్ 21:అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 30న పోలింగ్ అనంతరం డిసెంబర్ 3న నిర్వహించు కౌంటింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఎన్నికల సాధారణ పరిశీలకుడు రాహుల్ మహిపాల్, పోలీస్ పరిశీలకుడు డీకే దరి, జిల్లా ఎస్పీ సురేశ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 001–సిర్పూర్, 005–ఆసిఫాబాద్ నియోజకవర్గాలకు జరగనున్న ఎన్నికల్లో భాగంగా డిసెంబర్ 3న కౌంటింగ్ జరుగుతున్న, ఈ క్రమంలో కౌంటింగ్ కేంద్రంలో అధికారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, తాగునీరు, విద్యుత్, కౌంటింగ్ హాల్స్, కౌంటర్లు, ఇతర పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సీసీ కెమెరాలతో పర్యవేక్షిస్తూ బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ రోజున అధికారులకు, అభ్యర్థులకు వేరువేరు ప్రదేశాలలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లాలో పోలింగ్, కౌంటింగ్ కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటరమణ, కలెక్టరేట్ ఏవో రఫతుల్లా, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోల్ స్లిప్పుల పంపిణీ

రెబ్బెన, నవంబర్ 21: నవంబర్ 30న తెలంగాణ అసెంబ్లికి ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో బీఎల్‌వోలు పోల్ స్లిప్పులు పంపిణీ చేస్తున్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఇంటికి వెళ్లి లిస్ట్‌లో వారి పేర్లు చెక్ చేసి స్లిప్పులు అందించి లిస్ట్ పై స్లిప్పులు తీసుకున్నట్లు సంతకాలు తీసుకుంటున్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరికి పోల్ స్లిప్పులు అందిస్తామని బీఎల్‌వోలు పెర్కొంటున్నారు.